# పరిపూర్ణము చేయబడిన విశ్వాసము

## Faith Made Perfect

**వాక్యభాగము:** యాకోబు 2:14-26 మరియు సంబంధిత లేఖనములు.

**ఎ. ఉపోద్ఘాతము:** క్రిందివ్వబడిన వివరణ పటము (chart) యొక్క మొదటి వరుసలోని బోధలు మనము నేర్చుకొనిన తరువాత, "లోక దృక్పథమునకు" క్రైస్తవ విశ్వాసము ఎలా రూపమేర్పరుస్తుందో చూపించటమే ఈ పాఠము యొక్క గురి. ఇది గత పాటము నకు సంగ్రహముగా కూడ సహాయపడుతుంది. ఈ బోధలలో (రెండవ వరుస) విశ్వా సము కలిగియుండుటకు క్రైస్తవులు మన మనస్సులలో, హృదయములలో నిర్ణయించు కొన్నారు. మన దైనందిన శోధనలలో లేక ఇతర అభ్యాసాలలో విశ్వాస పరీక్ష ద్వారా మొదటి వరుస (column one)లోని బోధలు "మనలో" అంతర్గతమవుతాయి (యాకోబు 1:2-4; హెబ్రీ. 12:7-11). క్రిందివ్వబడిన వివరణ పటములో (chart) హెబ్రీ 11:1లోని విశ్వాసమును యాకోబు 2:14-16 సంబంధంతో అర్థము చేసికొన వచ్చును. మన జీవితాలలో మన మెదుర్కొనే వాస్తవాలకు మన శరీరములను ఉపయోగించుట ద్వారా క్రైస్తవుల విశ్వాసము మాట్లాడుతుంది, ప్రవర్తిస్తుంది (వరుస (column) మూడు, యాకోబు 2:12 చూడు). క్రైస్తవుల దేహాలు యేసు బయలు పరచిన దేవుని నీతికి సాధనాలు (రోమా 1:17; 6:13; 1 పేతురు 2:24). దేవుని వాక్యము నుండి మనము ఏమి విన్నామో దేని గురించి మన మనస్సులలో నమ్మి, హృదయాలలో అనుభూతిచెందామో అది విశ్వాస పరీక్షను అడుగుతుంది (demands) (వరుస రెండు, యాకోబు 2:22). దేనియందు మనము విశ్వాసముంచాలో ఆ బోధలతో మన నూతన "ఆత్మలు" (selves) గుర్తించబడతాయి. లేకపోతే మనం పరీక్ష తప్పు తాము (యాకోబు 1:12). క్రైస్తవులు మన విశ్వాసములో విధేయులమవుతాము మరియు మన క్రియలలో దేవుని నీతిని పుట్టిస్తాము (మత్తయి 7:24; రోమా 1:5; 6:13, 22, 23).

**బి. వివరణ పటము** (the chart): మానవ తర్బీతు మరియు దేవుని కుమారుని యొక్క అభివృద్ధికి, దయచేసి ఈ చార్టును ఎడమ నుండి కుడికి అడ్డముగా చదువుతూ వరుసక్రమమును అనుసరింపుము. వివరించక పోయినట్లయితే లేఖనములన్నీ యాకోబు పత్రిక నుండియే ఇవ్వబడినవి.

| గ్రహింపు అభ్యాసం - **తెలిసికొనుట** | మార్పు చేయు అభ్యాసం- **అనుభూతిచెందుట** | ప్రవర్తనా అభ్యాసం - **పనిచేయుట** |
|---|---|---|
| **యాకోబు ద్వారా చెప్పబడిన గ్రహీతలు ఎరిగిన బోధలు** | **యాకోబులో కనుగొనబడిన బోధలలోని క్రైస్తవుల విశ్వాసం యొక్క క్లుప్త సంగ్రహము** | **పరీక్షింపబడిన విశ్వాసము పరిపూర్ణమవుతుంది.** |
| 1. దేవత్వము (1:1; 4:5).<br>ఎ. మన తండ్రియైన దేవుడు (1:17, 27; 3:9).<br>బి. ప్రభువైన యేసు క్రీస్తు (2:1).<br>సి. పరిశుద్ధాత్మ (4:5). * | "శ్రేష్టమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును" (1:17) | దైవత్వములోని ముగ్గురు వ్యక్తులు తమ పాత్రలలో మన జీవితాలలో సహాయం చేస్తారు. అందువలన మన విశ్వాసములో మనం భాగ్యవంతులము (2:5). |
| 2. సాతాను మరియు దయ్యములు (2:19; 3:15; 4:7) | "ప్రభువు నామమున" జ్ఞానము కొరకు ఇతర యీవుల కొరకు మనము తండ్రిని అడుగుతాము (1:5; 3:17; 5:14) | దేవుడు మన స్నేహితుడు (3:23; 4:8). ఆయన జ్ఞానం యెదుట మనలను మనం తగ్గించుకొంటాము (3:13). |
| 3. మానవ జాతి దేవుని పోలికలో సృజింప బడ్డారు (3:9). | పరిశుద్ధాత్మ క్రైస్తవులతో సహవాసం చేస్తాడు (4:5). | "అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును" (4:7). |
| 4. క్రైస్తవులు దేవుని సృష్టి యొక్క "ప్రథమ ఫలాలు" (1:18). | లోక రాజ్యము సాతాను అధికారములో ఉంది. క్రైస్తవులను మోసగించుటకువాడు లోకజ్ఞానాన్ని ఆత్మ సంబంధ వాస్తవాలకు ఉపయోగిస్తాడు (1 కొరింథీ. 1:21: 2 కొరింథీ. 11:13-15). | మన దురాశలకు అవకాశాలు కల్పించుట ద్వారా ప్రభువు నుండి "దూరంగా లాక్కుపోబడకుండ" మనం జాగ్రత్తగా ఉండాలి (1:14). |

| | | |
|---|---|---|
| 5. క్రొత్త జన్మ (1:18).<br><br>6. క్రొత్తనిబంధన (1:21)<br>ఎ. జీవనియమము 1:25; 2:8, 12).<br>బి. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట (2:23- 25).<br>7. పాప మరణముల నియయము (1:13-15; 5:20).<br>8. సంఘ కుటుంబము (5: 19, 20).<br>9. పునరుత్థానము మరి యు తీర్పు (2:12, 13; 3:1; 4:12; 5:7-9).<br>10. ప్రభువును ప్రేమించు వారి కొరకు సిద్ధపరచ బడిన స్వాస్థ్యము. | మన మనస్సులు, హృదయాలు మరియు మనస్సాక్షులు, దేవునిలా ఉండే శక్తి కలిగియున్నవి (కీర్తన 82:6, 7; యోహాను 10:34- 36; మత్తయి 5:48; 1 కొరింథీ. 2:16). మహిమ స్వరూపి యగు మన ప్రభువైన యేసు క్రీస్తు మన జీవితాలకు వెలుగు (యోహాను 1:4; 14:5-10).<br>దేవుని దృష్టిలో "క్రీస్తునందు" న్న ప్రజలు మరియు చిన్న పిల్లలు మానవజాతిలో ఉన్నత స్థానములో ఉన్నారు (లూకా 18:16, 17; 1 పేతురు 2:9, 10; రోమా 8:18, 19).<br>మనము దేవుని రాజ్యము లోనికి మార్చబడ్డాము (కొలొస్స. 1:10-14). దేవుని రాజ్య మనగా ఆయన చిత్తము ఎక్కడ పరిపాలిస్తుందో అది దేవుని రాజ్యము (మత్తయి 6:10).<br>మనం దోషారోపణలేని మన స్సాక్షిని అనుభవిస్తాము ఎందుకంటె, "క్రీస్తునందు" దేవుని ద్వారా అనుగ్రహించ | మనము దేవుని స్వరూపములో సృజింపబడ్డాము, ఆయనను యేసుమనకు చూపించాడు (3:9).<br>అంతరములేని దేవుని సృష్టి యందు మనము గర్విస్తాము; కాబట్టి, మనం వివక్ష చూప కూడదు (1:9; 2:4, 9; 4:10, 12)<br><br>"దేవుని చిత్తమయిన యెడల మనము అదీ, ఇదీచేతుము" (4:14).<br>మన మారుమనస్సులో మనం మన విశ్వాసాన్ని క్రొత్త నిబంధన యందుంచాము మరియు దానికి మనము విధేయులముగా ఉండాలి (యాకోబు 4:6; హెబ్రీ. 7:21, 22).<br><br>మన "సంపూర్ణ విశ్వాస ము" పరిశుద్ధాత్మ సహ వాసము ద్వారా దేవునితో దోషారోపణ లేని సహవాసాన్ని అనుభవిం చేలా చేస్తుంది (2:22-24; 4:5). |

| | | |
|---|---|---|
| | బడిన కరుణా పీఠము మీద జీవిస్తున్నాము (రోమా 3: 25; 4: 25-5:1; హెబ్రీ. 8: 12; 9:5).<br>దేవుడు తన జీవ నియమములను మన హృదయ ములపై, మనస్సులపై వ్రాస్తున్నాడు. (1:21; హెబ్రీ, 10:16). ఈ నియమాలు మనలను యేసు క్రీస్తుకు అను గుణ్యంగా మారుస్తున్నాయి.<br>"క్రీస్తునందు""విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" యొక్క అభివృద్ధి యేసు రక్తము. దేవుడు అజ్ఞానకృతుల మరియు బలహీన తల యొుక్క పాపములను క్షమి స్తాడు కాబట్టి మనము జయించుచుండగా మన లోపములనుబట్టి మనము దోషారోపణ నెదుర్కొనము (యాకోబు 4:8; హెబ్రీ. 9: 14). మనము దేవునితో సమాధానము కలిగిఉంటాము (రోమా 5:1).<br>మనము ఎందుకు, ఎలా సృజింపబడ్డామనుటను గూర్చి బైబిలులోని పరిశుద్ధాత్మ | దేవుని కుమారులుగా మన ఆత్మలు కోరుకొన్న విధానంలో మనం స్వే చ్ఛగా ఉండాలి మనం దేవునితో సమాధాన పడ్డాము కాబట్టి మనం సమాధానకర్తలం (3:18).<br>ప్రతి వ్యక్తి యొుక్క ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చినదని మనం నమ్ముతున్నాము కాబట్టి శరీరకంగా దుర్దశలో ఉన్న వారికి మనం సేవ చేయాలి మరియు మన నోటికికళ్ళెం పెట్టుకోవాలి (1: 26, 27; 3:9). నీతిని గూర్చి దేవుని జ్ఞానమును మనం అంగీకరించాలి. (1:20; 3:17).<br>మనం ప్రేమిస్తాము కాబట్టి మనం దయగలిగిన వారము మరియు ఇప్పుడు, తీర్పు దినమున మనకు దయ అవసరమైయున్నది. (2:13). త్రోవ తప్పిపోయినసభ్యులను మనం దేవుని యొద్దకుమళ్లించుటకు ప్రయత్నిస్తాము. (5:19). |

| | | |
|---|---|---|
| | ఆజ్ఞలను మనం అంగీకరిస్తాము. ఇది మరియు దేవుని కృప మనలను పాపము మరియు మరణము నుండి రక్షిస్తాయి. (రోమా 8:1-17).<br>క్రీస్తు శరీరములో మనలను మనం వ్యక్తిగత సభ్యులముగా చూచుకొంటాము. స్వతంత్ర జీవితాన్ని మనం ఆనందిస్తాము (1 కొరింథీ. 12:25-27; ఎఫెసీ. 4:14-16). సంఘంలో మన సహజ కోరికలను మరియు స్వాస్థ్యము ను పొందుదుమన్న నిరీక్షణ ను మన సంబంధాలలో తృప్తి పరచుకొంటాము.<br>మంచి చెడులు ఎరుగు వివేకముతో మన భౌతిక దేహాలలో నివసిస్తున్న మానవ జాతి ఆదాము సృష్టించినసమస్యను అర్థం చేసికొంటారు (1కొరింథీ. 15:16, 17, 44-49).<br>కాబట్టి దేవుని రాజ్యములో దేవునితో మన నిత్యజీవపు స్వాస్థ్యములో మన క్రొత్త దేహాల మీద దృష్టిపెడతాము (మత్తయి 19:29; 25:34; ప్రకటన 21:7). మన సహజ | ఈ లోకంలో మనం పువ్వు మరియు ఆవిరిలాంటి వారమని మనకు తెలుసు (1:11; 4:14). మన ఆత్మ ఎక్కడ నుండి వచ్చినదో ఆ దేవుని యొద్దకు తిరిగి మనలను తీసుకుపోవుటకు యేసు ప్రభువు వస్తాడని మన మెదురు చూస్తున్నాము (5:7; ప్రసంగి. 12:7).<br>మనం దేవుని ప్రేమిస్తున్నాము. కాబట్టి మన స్వాస్థ్యము కొరకు సంతోషంగా ఎదురుచూస్తాము. (రోమా 8:18). |

| | | |
|---|---|---|
| | కోరికలైన “మహిమ, ఘనత మరియు సమాధాన మునకు” అవి సహాయపడతాయి(రోమా 2:10). సమాధానం దగ్గర పేతురు మెప్పును జతచేశాడు (1 పేతురు 1:7). | |

**యాకోబు మానవ ఆత్మను గూర్చి మాట్లాడుతూ ఉండి ఉండవచ్చును, అయినప్పటికి, లోక ప్రజలతో మనం ప్రాథమిక సంబంధం కొనసాగింప ప్రయత్నించినట్లయితే, క్రైస్తవులతో సహవాసం చేసే దేవుని పరిశుద్ధాత్మ ఈ పరిస్థితులలో మత్సరపడవచ్చని సందర్భం సూచిస్తుంది. యాకోబు క్రైస్తవుల ఆత్మ అనుకొన్నట్లయితే, ఫలితం ఒకే విధంగా ఉంటుంది. మన సహజవసరతల తృప్తికొరకు క్రైస్తవులు ప్రజలపై ఆధారపడు సంబంధాలను గూర్చి దైవం మత్సరపడతాడు.*

పైన చెప్పబడిన చార్టులో ఒకటి, రెండు వరుసలలోని సమాచారం, దేవుడెవరు మరియు ఆయనను ప్రేమించు క్రైస్తవులకు ఇంతకుమందే ఆయన చేసిన వాగ్దానా లేమిటి అని తెలియజేస్తుంది. ఈ సువార్తను లేక మంచి వార్తను లోక రాజ్యములోని ప్రజలు, పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుట ద్వారా నూతన జన్మ కార్యక్రమ మును సంపూర్తి చేయక ముందు, విని, అర్థము చేసికొని, నమ్మి దీనియందు విశ్వాస ముంచుటకు నిర్ణయించుకొనవలసిన అవసరం ఉంది. క్రైస్తవుల “విశ్వాస పరీక్ష” మన ఆత్మ మన దేహాలను విడచిపెట్టి వెళ్ళే వరకు ప్రభువును సేవించుటకు ఓర్పును పుట్టిస్తుంది. మన విశ్వాసము పరీక్షింపబడిన ప్రతి సారి వచ్చే సాధ్యమైన ఫలితాలను మూడవ వరుస తెలియజేస్తుంది. లోకములో “ఆదామునందు,” “క్రీస్తునందు” జీవించటం ఒక పరీక్ష, అయినప్పటికి, మన విశ్వాసము బలము పొందుటకు కావలసిన ముఖ్య సంఘటనలు జరుగవచ్చును. విశేషమైన శ్రమల ద్వారా విశ్వాసము సంపూర్ణమైన వారికి కూడా విశ్వాస పరీక్ష కొనసాగింపబడుతుంది. తుఫానులు రాక ముందె మన ఇంటిని రాతిమీద కట్టమని యేసు బోధించాడు. ఈ రాయి, ఇంతకు ముందు పరీక్షల ద్వారా “సంపూర్ణమైన” మన విశ్వాసాన్ని తెలియజేస్తుంది (యాకోబు 2:22). మూడవ వరుస బలమైన శీలము మరియు ఆరోగ్యకరమైన వ్యక్తిత్వము యొక్క సహజ లక్షణాలను తెలియజేస్తుంది.

బలపరచబడిన మన శీలము మరియు ఆరోగ్యకరమైన వ్యక్తిత్వము మన “నూతన వ్యక్తి (ఆత్మ)” యొక్క గుర్తింపు. మనమెవరము అనే నూతన సృష్టి ఇది (2 కొరింథీ. 5:17; గలతీ. 6:15; ఎఫెసీ. 4:22, 23; కొలొస్స. 1:27). క్రైస్తవుల నిజగుర్తింపులు, మన ప్రవర్తనల ద్వారా “అందరికి తెలియపరచబడతాయి.” మనలను మనం తెలుసుకొనుట కొరకు మన అలవాట్లను మనం

పరీక్షించుకొనవలసిన అవసరం ఉన్నది (యాకోబు 1:22-25). మన వ్యక్తిగత విశ్వాసం పరీక్షింపబడుతుండగా అవి ముఖ్యమైన నిదర్శనముగా ఉంటాయి. మన మంచి అలవాట్లు దేవుడు కోరుకొనిన నీతిని పుట్టిస్తాయి (యాకోబు 1:20). నీతిని పుట్టించు శీలము మరియు వ్యక్తిత్వము యొక్క క్రైస్తవ గురుతులు మన విశ్వాస పరీక్ష ద్వారా బలపరచబడాలి. క్రైస్తవుల హృదయములలోని ప్రేమ (అగాపే) దయగల క్రియలను పుట్టించాలి (యాకోబు 2:14-16). దయగల కార్యాలను జరిగిస్తూ ఉండగా క్రైస్తవుల వ్యక్తిత్వాన్ని రూపొందించు కృప యొక్క ఉద్రేక వైఖరులను మనం అభివృద్ధి చేసికొంటాము. లేక బలపరచు కొంటాము (మత్తయి 5:7). మనం దేవుని మరియు దేవుని పోలికగా సృజింపబడిన మనుష్యులను సేవించుటలో సంతోషంగా ఉంటాము.

**సి. పునర్విమర్శ:**

ఒక వేళ "కంప్యూటర్ భాషలో" ఈ ఆలోచనలు పెట్టినట్లయితే, మనలో కొంత మందికి ఇది సహాయకరముగా ఉండవచ్చును. కంప్యూటరు భాషలో మనం లోనికి పంపుట (input), బయటకు వచ్చుట (output) అని మాట్లాడుతాము. వినటం, చూడటంలోనికి పంపుటను తెలియ జేస్తుంది. "బయటకు వచ్చేది" మాట్లాడుట, ప్రవర్తించుటకు గుర్తుగా ఉంటుంది. అప్పుడు "లోనికి పంపే" సమాచారం నుండి లోపలి క్రమము" (internal processing) చేయబడుతుంది. "లోపల జరిగే క్రమము" నుండి యాకోబు క్రైస్తవులను విశ్వాస పరీక్షలో సంతోషించమని ఆజ్ఞాపిం చాడు. కంప్యూటరు భాషలో విశ్వాస పరీక్షను బయటి, లోపలి శ్రమల ఫలితంగా "లోపల జరిగే క్రమముగా వర్ణించవచ్చును" (హెబ్రీ. 12:7). మంచి, శ్రేష్టమైన క్రమము ఓర్పును పుట్టిస్తుంది (1:2-4). మన మెదుర్కొంటున్న కొన్ని మాటలలో "ఓర్పు" మరియు "కోపపడుటకు నిదానంచుట" పర్యాయ పదాలు కావచ్చును.

దృఢముగా వినుటకు మనము ఖరారు చేసికొనిన తరువాత, ఇవ్వబడిన విషయం లేక పరిస్థితి నుండి మన లోపలి క్రమము జరుగుటకు "లోపలికి వచ్చేది" పరిపక్వత మరియు దేవుని జ్ఞానముతో మాట్లాడుటకు సిద్ధం చేస్తుంది. మాట్లాడుట "బయటకు వచ్చేది" (output). "స్వాతంత్ర్యము ఇచ్చు నియమము చొప్పున తీర్పు పొందబోవువారికి తగినట్టుగా మాటలాడుడి; ఆలాగుననే ప్రవర్తించుడి" అని యాకోబు 2:12లో ఆజ్ఞాపిస్తున్నాడు. "ఓర్పు" లేక "మాటలాడుటకు నిదానించుట," "దేవుడు కోరుకొనిన నీతి"ని పుట్టించుటకు సంభవమైనది బయటకు వచ్చేది (output 1:20). "వినుటకు నిదానించుట, కోపపడుటకు వేగిరపడుట, మాటలాడుటకు వేగిర పడుట ప్రవర్తన "బయట, లోపల పారవేసే చెత్త" యొక్క ఫలితం కావచ్చును.

యాకోబు 1:26లో మరొక దృశ్యాన్ని వివరిస్తున్నాడు. ఈ విషయంలో "మేము భక్తిపరులము అనుకొను" ప్రజలు, వాళ్ళను వాళ్ళు మోసం చేసికొంటున్నారు. వారు విను సాధనముతో (input-device), వారు దేవుని వాక్యాన్ని వింటారు (1:22). అయిన ప్పటికి, వారి "లోపల జరిగే కార్యక్రమం" తప్పిపోయింది. దేవుని వాక్యము నందలి వారి విశ్వాసము వారి గుర్తింపును స్థాపించలేకపోయింది. వారు మేము దేవుని యందు భక్తిపరులము అని చెప్పుకొన్నప్పటికి (output నోటికి కళ్ళెము లేకుండ), "క్రియ" (doing) జరుగలేదు (1:22, 2:14-20), మరియు వారిపట్ల దేవుని అంగీకారము కూడ జరుగలేదు (1:27). వారి విశ్వాసము ప్రయోజనం లేనిదయినందున వారి భక్తి నిష్ప్రయోజనం అయింది (2:20). ఈ విషయంలో, input బాగుంది (దేవుని వాక్యమును వినటం), కాని అది ఇంకా లోపల పనిచేయటం లేదు. వారి లోపల జరిగే కార్యక్రమ పద్ధతి చెడిపోయింది. రక్షణ కృప ద్వారా అయినప్పటికి, క్రైస్తవులు దేవుని విమోచనా పథకమునందు విశ్వాసముంచవలసిన బాధ్యత కలిగియున్నారు (ఎఫెసీ. 2:8). యాకోబు మృతమైన విశ్వాసమును గూర్చి మాట్లాడాడు. దీనికి వ్యతిరేకము ఫలవంత మైన లేక బలమైన విశ్వాసము.

పైన చెప్పిన పరిచ్ఛేదము (paragraph) లో, వ్యక్తినందు విశ్వాస పరీక్ష క్రమము పనిచేయక పోవుటను యాకోబు వివరిస్తున్నాడు. ఓర్పునకు తన క్రియ చేయుటకు అవకాశము లేకపోవుట వలన, అంటె, అభివృద్ధి చెందే శీలం లేకపోవుట మన output సరిలేదు. క్రింది చార్టు కంప్యూటరు మాదిరి నేర్చుకొనుటకు ఆధారముగా చేయ బడినది. ఇది యాకోబు పత్రికకు పునర్విమర్శ మరియు అవలోకనముగా కూడ ఉప యోగపడుతుంది. దీనిలోని వరుసలు ముందు చార్టులో చదివినట్లు అడ్డముగా కాక క్రిందికి చదువుకు వెళ్లవలెను. **మొదటి వరుస** మనుష్యులు విని మనస్సులలో అర్థం చేసికొనునట్లు దైవత్వమును మరియు సందేశాన్ని తెలియజేస్తుంది. ఈ లోకములో మనం జీవిస్తున్న పరిసరాలు కూడ "ఇన్‌పుట్ ఆధారం" క్రిందికి వస్తాయి. దేవుని గూర్చి, ఆయన మనలను సృజించిన ఉద్దేశమును గూర్చి కొందరు నమ్మకమైన వ్యక్తులు, విషయాలు మనం తెలిసికొను క్రమము మీద ప్రభావం చూపుతాయి.

**రెండవ వరుస**లోని విషయాలు, వరుస ఒకటిని గూర్చి, క్రైస్తవులు మన మనస్సులలో, హృదయములలో ఎలా నేర్చుకొంటామో సలహాగా ఇవ్వబడినవి. మనం అభివృద్ధి చేసికొనిన విశ్వాస పరిమాణము, మన బయట నుండి ఇన్‌పుట్‌గా మనము దేనినైతే పొందామో అది మన హృదయములలో "క్రమము" ఎలా జరుగుతుందో నిశ్చయించుకోవాలి (మత్తయి 13:31, 32). మన విశ్వాసము పెరుగుతున్న కొద్దీ మన "ఇన్‌పుట్" మన గుర్తింపుగా కలిసిపోవాలి (రోమా 8:16). 2:14-26లోయాకోబు సమర్పించిన వాక్య భాగములోని విషయాన్ని మూడవ వరుస తెలియజేస్తుంది. "క్రియలు లేని విశ్వాసము మృతము."

| **ఇన్‌పుట్ యొక్కఆధారం** | **క్రైస్తవుల అంతర్గత కార్య క్రమం** | **అవుట్ పుట్** |
|---|---|---|
| మార్పులేని జ్యోతిర్మయు డగు తండ్రి యొద్దనుండి 1:17<br>ప్రభువైన యేసుక్రీస్తు. 2:1<br>సత్యవాక్యము. 1:18<br>జీవనియమము. 1:25; 2:8, 12<br>దేవుని యొద్దనుండి జ్ఞానము. 1:5; 3:17<br>**క్రింది వ్యక్తులు విషయా లు క్రైస్తవుల పరిసరాలలో ప్రభావం చూపుతారు మరి యు మనలో క్రమము జరిగించ వలసిన ఇన్‌పుట్ అవుతారు.**<br>పరిశుద్ధాత్మతో సహవాసం, ఆయనను, దుఃఖపెట్ట కుండు నట్లు జాగ్రత్తగా చూచు కోవాలి 4:5<br>బయట నుండి అనేక విధములైన శ్రమలను ఎదుర్కోవాలి. 1:2<br>సమస్త కల్మషము, దుష్టత్వము నిండిన లోకములో నివసిస్తున్నాము. 1:21 | మానవులు దేవుని స్వరూపమున చేయబడ్డారు. 3:9<br>దేవునివాక్యం విని దాని ప్రకారం చేయాలి. విశ్వాసం అభివృద్ధి చెందుతుంది. 1: 22-25<br>దేవుడు నూతన జన్మ నిచ్చాడు. దేవుడు సృజించిన వాటన్నిటిలో ప్రథమ ఫలాలుగా గుర్తింపు. 1: 18.<br>క్రియల ద్వారా విశ్వాసం సంపూర్ణం చేయబడుతుంది. దేవుని ద్వారా నీతిమంతులుగా లెక్కించబడతారు. 2:22, 23<br>విశ్వాసము పరీక్షింపబడినది; సంతోషము, ఓర్పు పని జేస్తున్నాయి. సంపూర్ణులగుటకు పరిపక్వత చెందుతున్నారు. 1:2-4<br>మన స్వాస్థ్యములో మహిమ, ఘనత, సమాధానం కొరకు నిరీక్షణ. 1:12; 2:5.<br>దేవుని చిత్తానికి మన చిత్తం లోబడాలి. 4:15 వాక్యం నాటబడాలి. 1:21.<br>దైవాన్ని, ఇతరులను | మాట్లాడు, ప్రవర్తించు .<br>2:12 "నీతిఫలము సమాధానము చేయు వారికి సమాధానమందు విత్తబడును" 3:18.<br>"నేను నా క్రియల చేత నా విశ్వాసము నీకు కనబరుతును." 2:18<br>మాటలాడుటకునిదానము నోటికి కళ్లెముపెట్టుకొనుట 1:19, 26.<br>సంఘ కుటుంబములో ఒకరి పాపముల నొకరు ఒప్పుకోవాలి. 5:16<br>ప్రభువు రాకడ కొరకు ఓపికతో కనిపెట్టుట. 5:7, 8<br>సత్యము నుండి తొలగిపోయిన సంఘసభ్యులను ధైర్యపరచుము. 5:19, 20<br>సంఘ సభ్యుల అవసరతలు తృప్తిపరచబడునట్లు వారికి సహాయం చేయుము.<br>1:27; 2:14-16<br>బోధించు. 3:1<br>పాడుము. 5:13 |
| ధనవంతులు భోగములతో మనస్సునకు ఇష్టం వచ్చినట్లు జీవిస్తారు. 5:5<br>లోక జ్ఞానము 3:14-16<br>వివక్ష చూపే వారి నుండి అన్యాయమైన ఆదరణ. 2:6,7<br>సాతాను చురుకుగా వ్యతిరేకిస్తున్నాడు. 3:6,15; 4:7 | వినుటకు వేగిర పడాలి, కోపపడుటకు నిదానించాలి. 1:19, 3:17 ఆదామునందు; దురాశ పడుటకు అవకాశం 1:13-15; 4:17 శ్రమల ద్వారా విశ్వాసం సంపూర్ణమవుతుంది. 2:22. సమానస్థాయి. అంతరాలు లేవు.1:9<br>సంఘములోని నాయకులకు మనం లోబడవలెను. 5:14<br>శ్రేష్టమైనది, సంపూర్ణ మైనది పరలోక తండ్రి యొద్ద నుండి వస్తుంది. అవి మనలో దేవుడు పెట్టిన సహజ అవసరతలను తీరుస్తాయి 1:17<br>క్రీస్తు ద్వారా తండ్రికిప్రార్థించి, సరైన ఉద్దేశముతో అనుమానం లేకుండ అడగాలి. 1:5-8; 1:3; 5:13. | సరైన ఉద్దేశముతో జ్ఞానము కొరకు ఇతర అవసరతల కొరకు ప్రార్థించు. 1:5; 4:3<br>తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుక్రీస్తును స్తుతించుము. 3:9.<br>అపవాదిని ఎదిరించుము. 4:7 |

యాకోబు పత్రిక కలిగియున్న దానిలో అధికం, మన అంతర్గత కార్యక్రమం జరుగుటలో తప్పిపోవుటను గుర్తించి సరిచేయుటకు త్రోవచూపుతుంది. "ఆరవ పాఠము"లోని చార్టు విజయాలు, ఓటముల ఉదాహరణలను చూపుతుంది. ఒక తప్పిపోవటం, ఒక వేళ మొదట, అనేక ఓటములకు కారణం కావచ్చును, ప్రతి వ్యక్తి యొక్క ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చినదని క్రైస్తవులు గుర్తించనప్పుడు అదలా జరుగుతుంది. ఆత్మ దేవుని పోలికను కలిగిఉంది. ఇది మన స్నేహితులు, శత్రువులను కూడ కలిగి ఉంది. "దీనితోనే తండ్రియైన ప్రభువును స్తుతింతుము, దీనితోనే దేవుని పోలికగా పుట్టిన మనుష్యులను శపింతుము" 3:9.

మన తరువాత పాఠములో ఇది ఒక అంశము.